
బొంరాస్‌పేటలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు


ధారూరులో..


వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో..



కొడంగల్‌లో..

# చిత్తూ చిత్తుల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ..

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు చిహ్నమైన బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం లభించిందని పేర్కొన్నారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో చైర్‌పర్సన్ మంజుల పాల్గొని బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

–న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ


పరిగి మండలం మిట్టకోడూర్ ప్రాథమిక పాఠశాలలో


పరిగిలోని జడ్పీహెచ్ఎస్ నెం.1లో


కులకచర్లలోని ఓ పాఠశాలలో..


కులకచర్ల: ముజాహిద్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో


దోమ ఉన్నత పాఠశాలలో..


తాండూరు మండలంలోని వెనెళ్లి ఆదర్శ పాఠశాలలో..


కులకచర్ల: ముజాహిద్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో


కులకచర్ల మండలం గండి చెరువుతండాలో..

## వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో చంద్రప్ప, అటవీ శాఖాధికారులు

బంట్వారం (కోట్‌పల్లి), అక్టోబర్ 1 : వన్య ప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని ఎంఈవో చంద్రప్ప పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో వన్య ప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. వ్యాస రచనలో ప్రథమ బహుమతి ఎస్ వర్షిత(కోట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్) , ద్వితీయ బహుమతిని వి. పవన్ (రాంపూర్ జడ్పీహెచ్‌ఎస్) , తృతీయ బహుమతి డీ వైష్ణవి (మోత్కుపల్లి జడ్పీహెచ్‌ఎస్) అందుకోగా, చిత్రలేఖనంలో మొదటి బహుమతిని ఎండీ ఉమన్ (కోట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్), ద్వితీయ భహుమతిని మహీన్ (రాంపూర్ జడ్పీహెచ్‌ఎస్), తృతీయ బహుమతిని కే శ్రీనివాస్ (కోట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్)లు అందుకున్నారు. కార్యక్రమంలో అటవీ శాఖాధికారి జ్ఞానేశ్వర్, సీఆర్‌పీ నర్సింహులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో శుభ్రం..



పరిగి, అక్టోబర్ 1 : పరిగి పట్టణంలోని కోర్టు ఆవరణలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలోని చెత్తా చెదారాన్ని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తొలగించి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతో మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో కోర్టు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ జోత్స్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి భక్తకుమార్, న్యాయవాదులు వెంకట్‌రాములు, అలీముద్దీన్, రాజేందర్‌గౌడ్, నర్సింహారావు, శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, శివారెడ్డి, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ఉచిత దంతవైద్యశిబిరం




ధారూరు, అక్టోబర్1: మండల కేంద్రంలో జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీసాయి దంత వైద్య కళాశాల సహకారంతో శ్రీ భారతి విద్యా మందిర్ విద్యార్థులకు కోసం ఉచిత వైద్య శిబిరాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి పి.రఘువీరారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ లింగంపల్లి అశోక్, మల్లారెడ్డి, కిశోర్, రాజేశ్వర్, అమర్ పటేల్, హరిచంద్‌నాయక్, వాణిశ్రీ, యాదయ్య, విజయ్, సుధాకర్‌తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాలు అందజేత



కులకచర్ల, అక్టోబర్ 1 : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో సబ్సిడీ గ్యాస్ లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నర్సింహా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్యగౌడ్, నాయకులు గోపాల్‌నాయక్, రాము, రాజేందర్‌రెడ్డి, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు


బహుమతులతో విద్యార్థులు.

బొంరాస్‌పేట, అక్టోబర్ 1: వన్యప్రాణి సంరక్షణ అనే అంశంపై మండలస్థాయిలో విద్యా ర్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో సత్తాచాటిన బొంరాస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఝాన్సీ (10వ తరగతి ఇ/మీ మొదటి బహుమతి),హారతి(10 తె/మీ మొదటి బహుమతి) సత్తాచాటారు. వీరికి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో హరిలాల్ విద్యార్థులను అభినందించారు.

## నీటి సరఫరా సహాయకులకు శిక్షణ...


నీటి సరఫరా సహాయకులకు శిక్షణనిస్తున్న ఎంపీడీవో మహేశ్‌బాబు

దోమ, అక్టోబర్1 : నీటి సరఫరాకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై మంగళవారం గ్రామీణ తాగునీటి సరఫరా సహాయకులకు శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో మహేశ్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల మిషన్ భగీరథ తాగు నీటి సరఫరాలో సమస్య తలెత్తితే ప్రత్యామ్నాయంగా నీరు అందించే విషయంపై సహాయకులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పీడబ్ల్యూఎస్ పథకంలో భాగంగా బోర్ వెల్, పంపు సెట్, సర్వీస్ వైర్, పీవీసీ పైప్, ప్యానల్ బోర్డు తదితర ఉపకరణాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పంచాయతీ సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ మధుకర్

మర్పల్లి, అక్టోబర్ 1 : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని మాజీ జడ్పీటీసీ మధుకర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంసీఎం ఫంక్షన్ హాలులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతవారం పట్లూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్య కర్తలను అరెస్టు చేసి కొట్టిన విషయంలో మర్పల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌పై, బీఆర్‌ఎస్ నాయకులపై చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మధుకర్, సీనియర్ నాయకులు బట్టు రమేశ్, ఖాజా, మిత్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి..

బొంరాస్‌పేట, అక్టోబర్ 1 : విద్యుదాఘాతంతో రైతు మృతిచెందిన సంఘటన బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎనికేపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ కథనం ప్రకారం ఎనికేపల్లి గ్రామానికి చెందిన రైతు సంగెం అంజిలయ్య(34) ఉదయం తన పొలానికి వెళ్లాడు. పొలంలో తెగిపడిన విద్యుత్ తీగను గమనించక తగలడంతో విద్యుదాఘాతంతో గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవూఫ్ తెలిపారు.

## రోడ్ల అభివృద్ధిపై సమీక్ష



తాండూరు రూరల్, అక్టోబర్ 1: తాండూరులో రోడ్ల అభివృద్ధికి ఏర్పడుతున్న ఆటంకాలపై సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ఆరా తీశారు. మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో తాండూరు మున్సిపల్, యాలాల, తాండూరు తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా బైపాస్ రోడ్డు పై సమీక్షించారు. అంతారం, చెంగోల్, రసూల్‌పూర గ్రామాల పరిధిలోని భూములతోపాటు పరిహారంపై ఆరా తీశారు. అదేవిధంగా పట్టణంలో రోడ్ల వెడల్పుపై కూడా మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటిపై సమగ్ర వివరాలు అందించాలని ఆయా శాఖల అధికారులకు సబ్‌కలెక్టర్ సూచించారు.

### ఉద్యోగం సాధించిన
## యువకుడికి సన్మానం



కులకచర్ల, అక్టోబర్ 1 : సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన కులకచర్ల గ్రామానికి చెందిన మురళీకృష్ణను సామాజిక వేత్త, కుమ్మరి స్వామి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గణేశ్‌ముదిరాజ్, కుమ్మరి నరేశ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన పలువురికి రిమాండ్

పూడూరు, అక్టోబర్ 1: విధుల నిర్వహణకు ఆటంకం కల్పించే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని చన్గోముల్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గత నెలలో పూడూరు మండల కేంద్రంలో వినాయక నిమజ్జనంరోజు పోలీసు బందోబస్తు నిర్వహించారు. గ్రామానికి చెందిన చన్గోముల్ సుజాత, మల్లేగట్ల మల్లేశం, ఎర్ర శ్రీను, గొర్రెంక అనిల్, ఈడిగి నర్సింహు లు, చాకలి పాండు, పిచ్చకుంట్ల శ్రీశైలం, ముడిమాల జంగయ్య, ప్యాట శేఖర్ కలిసి విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఆటంకం కలిగించారని తెలిపారు. వినాయకుడి ఉరేగింపులో డీజేతో వెళ్లడాన్ని పోలీసులు అడ్డగిస్తే ఇష్టానుసారంగా వ్యవహరించారని తెలిపారు. విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న సీఐ నాగరాజు

వికారాబాద్, అక్టోబర్ 1 : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పాఠశాల దశలోనే క్రమశిక్ష నేర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, మీరు ఉన్నతంగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యం ఎంచుకుని చదువుకోవాలని సూచించారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అంకిత సంస్థ బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులు, పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా అంకిత సంస్థ ను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు జాఫర్, మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు రంగయ్య, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ సంజీవ్ రావు, గ్రామ పెద్దలు పెంటయ్య, రామేశ్వర్, రవీందర్, హైమద్ పాషా పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లపై అత్యవసర సమావేశం

వికారాబాద్, అక్టోబర్ 1 : దసరా ఉత్సవాల సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల మంగళవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించి ఎజెండాను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. వికారాబాద్ పట్టణ అభివృద్ధికి విశేష సేవలు అందించి, వికారాబాద్ పట్టణ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి ఇటీవల మృతి చెందిన చీకటి మర్ల విశ్వనాథం ఆత్మకు శాంతి చేకూరాలని కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో దసరా ఉత్సవాల ఏర్పాట్లు, అక్కడ చేపట్టే పనులకు సంబంధించిన ఎజెండాను చైర్ పర్సన్ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టారు. ఇందులో భాగంగా ఆలంపల్లిలో రావణ దహనం ఇతర ఏర్పాట్లు.. గంగారం, కొత్తగడి, అనంతగిరిపల్లి, మద్గుల్ చిట్టెంపల్లి, గుడిపల్లి, దన్నారం, వెంకటాపూర్ తండా, ఎన్నేపల్లి, రాజీవ్ గృహకల్ప, శివరాంనగర్ తదితర కాలనీలలో దసరా ఉత్సవాల ఏర్పాట్లకు కావాల్సిన విధుల ఎజెండాను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్‌పర్సన్ వెల్లడించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ లో డీఈ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన డీఈ ప్రశాంత్‌ను సన్మానించి వీడ్కోలు తెలిపారు. కొత్తగా వచ్చిన డీఈ రాకేశ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్ కుమార్, కౌన్సిలర్లు సురేశ్, రామస్వామి, కిరణ్ పటేల్, జైదుపల్లి మురళి, కొండేటి కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రాములు, మహిళా కౌన్సిలర్లు శ్రీదేవి, మొముల స్వాతి, సునీత గౌడ్, ప్రభావతి, దేవి, ఫైమీద బేగం, నజ్రీన్, రాజ్యలక్ష్మి, ప్రవళిక, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, షరీఫ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**B.S. BUGUDI B.Ed. COLLEGE**
TANDUR - VKB DIST. Ph: 9248186695, 9948638332.

**B.Ed. ADMISSIONS, MANAGEMENT QUOTA MANAGEMENT SEATS ARE AVAILABLE**

Norms as per the Government Orders of TSCHE Telangana State

Applications are invited from the eligible Candidates to fillup the B.Ed. Seats for the Academic Year 2024-2026 under Management Quota i.e., 'B' Category Seats.

The last date to submit the application forms in the prescribed format is Dt: 09-10-2024.

Place: Tandur,
Date: 02-10-2024.

Sd/- Correspondent,
B.S. Bugudi B.Ed. College, Tandur.